మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 45
పేజీలు : 3

సోమవారం 01.09.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## నాలుగు బిల్లులను ఆమోదించిన శాసనసభ



**టీ మీడియా,ఆగస్టు31,హైదరాబాద్** : రెండో రోజు సమావేశమైన తెలంగాణ శాసనసభలో పలు బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ బిల్లులను శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. మున్సిపల్ చట్ట సవరణ బిల్లుకు, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుకు, అల్లోపతిక్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ బిల్లుకు, ఇస్నాపూర్ మున్సిపాలిటీ విస్తరణ బిల్లుకు, ఇంద్రేశం, జిన్నారం మున్సిపాలిటీల ఏర్పాటు బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపిందిఅనంతరం శాసనసభ వాయిదా పడింది. మళ్లీ తిరిగి సాయంత్రం 4 గంటలకు సభ ప్రారంభం కానుంది. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శాసనసభలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టును చదివి వినిపించనున్నారు. అనంతరం ఈ అంశంపై మాట్లాడేందుకు సభాపతి సభ్యులందరికీ అవకాశం ఇవ్వనున్నారు. రాత్రి వరకు చర్చ జరిగే అవకాశం ఉంది.

## బీసీల రిజర్వేషన్లకు..
# లైన్‌క్లియర్
## చట్ట సవరణ బిల్లులకు ఆమోదం







### అధికార, ప్రతిపక్షల మధ్య వాడివేడి చర్చ

**టి మీడియా, ఆగస్టు 31, హైదరాబాద్ బ్యూరో :**

మున్సిపల్, పంచాయతీరాజ్?? చట్ట సవరణ బిల్లులను తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. దీంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం ఉంది. మంత్రి సీతక్క ముందుగా మున్సిపల్?, తర్వాత పంచాయతీరాజ్? చట్ట సవరణ బిల్లులను సభలో ప్రవేశపెట్టగా, సభ ఆమోదం తెలిపింది. అనంతరం వాటి గురించి చర్చ జరిగింది.ఈ సందర్భంగా మంత్రి సీతక్క ప్రసంగిస్తూ, ఆర్థిక అసమానతలు తొలగాలంటే ఉపాధి కూడా ఉండాలని పేర్కొన్నారు. చిత్తశుద్ధి ఉండటం వల్లే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై బిల్లు తెచ్చామన్నారు. 2018లో పంచాయతీరాజ్? చట్టంలో 50 శాతం రిజర్వేషన్లపై సీలింగ్? పెట్టామని అన్నారు. ఏ రాష్ట్రంలో రిజర్వేషన్లపై సీలింగ్? విధిస్తూ చట్టాలు లేవని పేర్కొన్నారు. తెలంగాణలో ఉన్న సీలింగ్?ను సవరించేందుకు మళ్లీ బిల్లు ప్రవేశపెట్టామని స్పష్టం చేశారు. కేసీఆర్? ప్రభుత్వం తీసుకొచ్చిన 50 శాతం సీలింగ్?ను తొలగించే సవరణ కోసమే బిల్లు తీసుకొచ్చామన్నారు.ముందుగా తెలంగాణ పురపాలక చట్టం 2019 నిబంధన సవరణ బిల్లుపై చర్చ జరిగింది. చర్చ జరుగుతున్నందున ఆర్డినెన్స్? కుదరదని మంత్రి శ్రీధర్?బాబు తెలిపారు. సెషన్స్?లో ఉన్నప్పుడు బిల్లు రూపంలో తీసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల సీపెక్స్? సర్వే చేపట్టిందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ల సిఫారసుకు చర్యలు చేపట్టామన్నారు. సీపెక్స్? సర్వేతో పాటు ఇతర డేటాను అధ్యయనం చేసి, లోతుగా విశ్లేషించి ఏకసభ్య కమిషన్? ఏర్పాటు చేశామని తెలిపారు

### ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు: సీఎం

బలహీన వర్గాలకు అనుమానం కలిగేలా తప్పుడు సమాచారం వ్యాప్తి చేయవద్దని సీఎం రేవంత్? రెడ్డి సూచించారు. మొత్తం వివరాలు సేకరించేందుకు బీసీ కమిషన్?కు ప్రభుత్వం ఇచ్చిందన్నారు. బీసీల్లో అపోహలు సృష్టించే విధంగా మాజీ మంత్రి గంగుల మాట్లాడుతున్నారని తెలిపారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన గంగుల కమలాకర్?కు బీసీ బిల్లుపై సంపూర్ణ అవగాహన ఉందని అనుకుంటానన్నారు. వారి పార్టీ ఆదేశాలకు అనుగుణంగా గంగుల కమలాకర్? ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.బీసీల్లో అపోహలు సృష్టించే విధంగా గంగుల మాట్లాడుతున్నారు. ఆయన నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. బీసీ బిల్లుపై సంపూర్ణ అవగాహన ఉందని భావిస్తున్నాను. వాళ్ల పార్టీ ఆదేశాలకు అనుగుణంగా మాజీ మంత్రి గంగుల ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నారు. ఆరు నూరైనా ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు. మా ప్రభుత్వం చిత్తశుద్ధితో వెంటనే ఆర్డినెన్స్? తీసుకొచ్చి గవర్నర్?కు పంపాం. ఇలా చేసినందుకు గంగుల కమలాకర్? అభినందిస్తారని నాకు తెలుసు. కానీ ఆయన వెనకున్న వాళ్లు ఒత్తిడి తెస్తున్నారని అన్నారు.

### అరగంటలో బిల్లు పాస్ : కేటీఆర్

తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లపై అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యుల మధ్య వాడివేడి చర్చ జరిగింది.. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లపై అందరూ ఒకే మాటపై ఉన్నారని..ఇది అసెంబ్లీలో తేలే అంశం కాదని రాహుల్ గాంధీ, మోదీ కలిసి చర్చించుకుంటే అరగంటలో బిల్లు పాస్ అవుతుందంటూ కేటీఆర్ పేర్కొన్నారు. చట్టాల్లో లొసుగులు ఉంటే కచ్చితంగా కోర్టుకు వెళ్తారన్నారు. కేటీఆర్‌కు కౌంటర్ ఇచ్చిన మంత్రి పొన్నం.. కోర్టులపై తమకు అపారమైన నమ్మకం గౌరవం ఉన్నాయన్నారు. అంత గౌరవం ఉంటే పదిమంది ఎమ్మెల్యేలపై సుప్రీం తీర్పుని గౌరవించండంటూ కౌంటర్ ఇచ్చారు కేటీఆర్. ఈ విషయంలో స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నామన్నారు. ఇప్పటివరకు సీఎం 52సార్లు ఢిల్లీకి వెళ్లారని.. ఆయనకు చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీలో కూర్చుని..ఆమరణ నిరాహార దీక్ష చేయాలంటూ కేటీఆర్ సూచించారు.

## కేసీఆర్ సహా వారందరిపై...
# చర్యలు తీసుకోండి

- అసెంబ్లీ ముందుకు ఘోష్ కమిషన్ నివేదిక
- కాళేశ్వరం కమిషన్ నివేదికను ప్రవేశపెట్టిన ప్రభుత్వం





**టి మీడియా, ఆగస్టు 31, హైదరాబాద్ బ్యూరో:**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన లోపాలపై విచారణ చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం శాసనసభ్యులకు పెన్ డ్రైవ్ రూపంలో అందించింది. మొత్తం 665 పేజీలతో ఈ నివేదిక ఉంది. మూడు ఆనకట్టలకు సంబంధించి సుదీర్ఘ విచారణ చేసి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికలో కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని అంశాలను పొందుపరిచింది.మహారాష్ట్రతో రాష్ట్ర ప్రభుత్వ చర్చలు, కేంద్ర జల సంఘంతో సంప్రదింపులు, నాటి ముఖ్యమంత్రి లేఖలు, మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులను నివేదికలో ఉంచింది. ఆనకట్టల డిజైన్లు, ఒప్పందాలు, డీపీఆర్, పరిపాలన అనుమతులు, బ్యారేజీల నిర్మాణ స్థలం మార్పు, కాంట్రాక్టులు, లోపాలు, ఆర్థిక పరమైన అంశాలు ఇలా అన్నింటికి సంబంధించిన సమగ్ర నివేదికను అందించింది.

### మూడు ఆనకట్టల నిర్మాణం పూర్తిగా తప్పు

నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలు, నాటి మంత్రులు హరీశ్ రావు, ఈటల రాజేందర్ పాత్ర, అప్పటి ఉన్నత అధికారులు, ఇంజినీర్ల పాత్ర, ఉల్లంఘనలు, లోపాలు ఇలా అన్ని అంశాలను పొందుపరిచింది. కమిషన్?కు ఇచ్చిన విధి విధానాలకు లోబడి పలు అంశాలను నివేదికలో పేర్కొన్నారు. మూడు ఆనకట్టల నిర్మాణం పూర్తిగా తప్పని, ఎలాంటి ప్రణాళికా లేదని, అంచనాల తయారీ, పరిపాలన అనుమతులు మొదలు కేంద్ర జల సంఘం నుంచి అనుమతుల విషయంలో తప్పిదాలు జరిగాయని పేర్కొంది.

రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ నివేదిక ప్రకారం మేడిగడ్డ వద్ద ఆనకట్ట నిర్మించి ఉండాల్సింది కాదని కమిషన్ స్పష్టం చేసింది. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేదని, అందుకే మేడిగడ్డకు మార్చాల్సి వచ్చిందన్న వాదన సబబు, సహేతుకం కాదని, కేంద్ర జలసంఘం పరిశీలనలే ఇందుకు నిదర్శనమని పేర్కొంది.

### అది పూర్తిగా కేసీఆర్? నిర్ణయమే

మేడిగడ్డతో పాటు అన్నారం, సుందిళ్ల వద్ద ఆనకట్టలు నిర్మించాలన్నది పూర్తిగా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయమే అని పేర్కొంది. ప్రభుత్వంలో ఉన్న రాజకీయ నాయకులు విధానాలను రూపొందిస్తే, వాటిని అమలు చేయటం అధికారుల బాధ్యత అయితే, కమిషన్?కు వచ్చిన సమాచారం ప్రకారం పరిస్థితి భిన్నంగా ఉందని పేర్కొంది.అప్పటి నీటి పారుదల శాఖ మంత్రి యాదృచ్ఛికంగా ఆదేశాలు ఇచ్చారని, అప్పటి ఆర్థిక శాఖ మంత్రి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఏమాత్రం పట్టించుకోకూండా వ్యవహరించారని కమిషన్ ఆక్షేపించింది. మూడు ఆనకట్టల ప్రణాళిక, నిర్మాణం, నిర్వహణతో పాటు జరిగిన అవకతవకలు, లోపాలకు నాటి ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా, పరోక్షంగా బాధ్యులని కమిషన్ స్పష్టం చేసింది. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్, నాటి మంత్రులు హరీశ్?రావు, ఈటల రాజేందర్?పై చట్ట ప్రకారం చర్యలు తీసుకునే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించాలని సిఫార్సు చేసింది.

### డీపీఆర్‌ను పూర్తిగా పరిశీలించలేదు

కాంట్రాక్టులను టర్న్? కీ విధానంలో కాకుండా, లమ్సమ్ పద్ధతిలో ఇవ్వటం సరికాదని, చట్ట విరుద్ధమని పేర్కొంది. పూర్తిగా టెండర్ల విధానాన్ని కమిషన్? తప్పుబట్టింది. డీపీఆర్?ను పూర్తిగా పరిశీలించకుండానే అంచనాలు ఆమోదించారని, ఏజెన్సీలకు లబ్ధి చేకూర్చేలా నిర్ణయాలు తీసుకున్నారని తెలిపింది. ఏజెన్సీలకు అనుచిత లబ్ధి చేకూర్చేలా అంచనాల సవరణకు నిబంధనలు సడలించి ఖజానాకు నష్టం చేశారని పేర్కొంది.

మూడు ఆనకట్టల ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ఏమాత్రం లేదని, కనీసం మాన్యువల్ కూడా తయారు చేయలేదని తప్పుపట్టింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల డిజైన్లు, డ్రాయింగ్లలో లోపాలతో పాటు నిర్మాణం, నాణ్యత కూడా సరిగా లేదని క్వాలిటీ కంట్రోల్?ను తనిఖీ చేసి నిర్ధారించేందుకు ఎటువంటి అవకాశం లేదని కమిషన్ ఆక్షేపించింది.

### వారిపై చర్యలు తీసుకోవాలి

మేడిగడ్డ ఆనకట్ట పనుల పూర్తికి సంబంధించి ఇచ్చిన సర్టిఫికేట్లు పూర్తిగా తప్పు, చట్ట విరుద్ధమని పేర్కొంది. బ్యాంకు గ్యారెంటీల విడుదల కూడా సరికాదని, అక్రమమని తేల్చింది. రెండోమారు అంచనాల సవరణ పూర్తిగా ఏజెన్సీకి లబ్ధి చేకూర్చే దురుద్దేశంతో జరిగిందని తేల్చింది. ఏజెన్సీలపై ఎలాంటి పెనాల్టీ విధించకుండా గడువు పొడిగించారని, వారికి ప్రయోజనం చేకూర్చారని కమిషన్ పేర్కొంది. ఆనకట్టల నిర్మాణానికి టర్న్ కీ విధానంలో కాకుండా లమ్సమ్ కాంట్రాక్టు ద్వారా చేస్తున్న వాస్తవాన్ని నాటి ఈఎన్?సీలు మురళీధర్, హరిరామ్ ఉద్దేశపూర్వకంగా తొక్కిపెట్టారని వారిపై చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది. నిపుణుల కమిటీ నివేదికను ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టినందుకు నాటి ఐఏఎస్? ఎస్ కే జోషి, ఈఎన్?సీలు మురళీధర్, హరిరామ్ బాధ్యులని తేల్చింది. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్ సిఫార్సు చేసింది.ఆనకట్టల నిర్మాణం కోసం కేబినెట్ ఆమోదం లేకుండా ప్రభుత్వ బిజినెస్ రూల్స్ ఉల్లంఘించినందుకు నాటి ఐఏఎస్?లు ఎస్ కే జోషి, స్మితా సబర్వాల్?పై తగిన చర్యలు తీసుకోవాలని కమిషన్ సిఫార్సు చేసింది. మేడిగడ్డ, ఎల్లంపల్లి మధ్య ఆనకట్టల నిర్మాణం కోసం రూ.12.96 కోట్ల వ్యయంతో డీపీఆర్ తయారీ కోసం వ్యాప్కోస్?కు అనుమతిచ్చారని, దాని ప్రకారం డీపీఆర్ తయారు చేయకపోతే బాధ్యులైన అధికారుల నుంచి ఆ మొత్తాన్ని రికవరీ చేయటంతో పాటు చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది.వ్యాప్కోస్ నివేదికలో లోపాలు ఉన్నాయని, వరద ఉద్ధృతిని దృష్టిలో ఉంచుకుని అన్నారం, సుందిళ్ల బ్యారేజీ స్థలాలను మార్చారని ఈ విషయంలో ఆలస్యంగా స్పందించిన హైడ్రాలజీ చీఫ్ ఇంజినీర్ శంకర్ నాయక్?పై తగు చర్యలు తీసుకోవాలని సూచించింది. తగిన అధికారాలు లేకున్నప్పటికీ విచక్షణ ఉపయోగించకుండా అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణ ప్రాంతాన్ని ఏకపక్షంగా మారుస్తూ నిర్ణయం తీసుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్?తో పాటు మూడు బ్యారేజీల ఎస్??ఈలు, హైపర్ కమిటీ సభ్యులపై చర్యలు తీసుకోవాలని కమిషన్ పేర్కొంది. 3 బ్యారేజీల డిజైన్లు, డ్రాయింగ్?లు తప్పుగా సిద్ధం


మిగతా 3లో...


## డ్యామ్‌కు, బ్యారేజీకి...
# తేడా లేకుండా కాళేశ్వరం

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చ



**టీ మీడియా, ఆగస్టు 31, హైదరాబాద్ బ్యూరో :**

డ్యామ్‌కు, బ్యారేజీకి తేడా లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టు పనులు చేశారని ఎన్‌డీఎస్ఏ నివేదికలో ఉందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ నివేదికపై ఉత్తమ్ కుమర్‌రెడ్డి అసెంబ్లీలో చర్చను ప్రారంభించారు. మేడిగడ్డలో పూర్తి నీరు నిల్వ చేసి కూలిపోయేందుకు కారణం అయ్యారని మండిపడ్డారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.87,449 కోట్లు ఖర్చు చేశారని, కాళేశ్వరం ప్రాజెక్టుకు గుండెకాయ లాంటి మేడిగడ్డ దెబ్బతిందని, మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం నిరుపయోగంగా మారాయని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. రూ.21 వేల కోట్లతో కట్టినవన్నీ 20 నెలలుగా నిరుపయోగంగా మారాయని ఆరోపించారు. ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా ఇవ్వాలని గతంలో మూడు లేఖలు రాశారని, అప్పటి కేంద్రమంత్రి ఉమాభారతి రాష్ట్రానికి లేఖ రాశారని గుర్తు చేశారు. ప్రాణహిత-చేవెళ్లకు తొలుత రూ.11,600 కోట్లు కావాలని కమిటీ చెప్పిందని, ప్రాణహిత-చేవెళ్ల డిజైన్లను అప్పటి సీఎం మార్చారని కమిటీ చెప్పిందని, మేడిగడ్డలో బ్యారేజ్ నిర్మించవద్దని నిపుణుల కమిటీ స్పష్టంగా చెప్పిందని, మేడిగడ్డ వద్ద బ్యారేజ్ వద్దని వ్యాప్కోస్ నిపుణులు కూడా చెప్పారని వివరించారు.

### రాష్ట్రానికి పెనుభారంగా మారింది

వ్యాప్కోస్ డీపీఆర్ ఇవ్వకముందే మేడిగడ్డ వద్ద బ్యారేజ్ కట్టాలని నిర్ణయించారని, కేబినెట్ అనుమతి లేకుండానే జీవో ఇచ్చారని ఆరోపించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల నిర్మాణ ఖర్చులు భారీగా పెంచేశారని, ఆయా బ్యారేజ్‌లకు జరిగిన నష్టం రాష్ట్రానికి పెనుభారంగా మారిందని తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు రూ.38 వేల కోట్లతో పూర్తవ్వాల్సి ఉందని, ప్రాణహిత-చేవెళ్ల ఖర్చును రూ.38 వేల కోట్ల నుంచి రూ.లక్షా 47 వేల కోట్లకు పెంచారని, 2019 నుంచి 2023 వరకు లిఫ్ట్ చేసినవి 162 టీఎంసీలు మాత్రమని అన్నారు. కాళేశ్వరం నుంచి ఏడాదికి 20.2 టీఎంసీలు మాత్రమే లిఫ్ట్ చేశారని, 34 లక్షల ఎకరాలకు ఆయకట్టుకు నీరు ఇస్తామని చెప్పారని పేర్కొన్నారు.

### ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు

రూ.లక్ష కోట్లు ఖర్చు చేసినా లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదని మంత్రి ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చాక ఇలాంటి విపత్తు ఏ రాష్ట్రంలోనూ జరగలేదని, మేడిగడ్డ బ్యారేజ్ కుంగినప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉందని విమర్శించారు. ఎన్‌డీఎస్ఏపై బీఆర్ఎస్ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బిల్లు తెచ్చినప్పుడు బీఆర్ఎస్ మద్దతిచ్చిందని, డ్యామ్‌కు, బ్యారేజ్‌కు తేడా లేకుండా పనులు చేశారని ఎన్‌డీఎస్ఏ నివేదికలో ఉందని అన్నారు. మేడిగడ్డలో పూర్తి నీరు నిల్వ చేసి కూలిపోయేందుకు కారణమయ్యారని, మేడిగడ్డలో పూర్తిగా నీరు నిల్వ చేయవద్దని అప్పటి అధికారులే చెప్పారని అన్నారు.

### మీరు కట్టిన ప్రాజెక్టు మీ హయాంలోనే కూలిపోయింది

ఎన్‌డీఎస్ఏలో నిపుణులు, సీనియర్ అధికారులు ఉంటారని, పూర్ ప్లానింగ్, డిజైన్ వల్లే మేడిగడ్డ కూలిందని ఎన్‌డీఎస్ఏ తేల్చి చెప్పిందని తెలిపారు. నిర్మాణంలో క్వాలిటీ కంట్రోల్ పాటించలేదని ఎన్‌డీఎస్ఏ నిపుణులు స్పష్టం చేశారని, మే వచ్చాక ఆ మూడు బ్యారేజ్‌ల్లో నీరు నిల్వ చేయలేదని వెల్లడించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో నీరు నిల్వ చేయకున్నా పంటలకు నీరిచ్చామని, బీఆర్ఎస్ నేతల స్పందన చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. మీరు కట్టిన ప్రాజెక్టు మీ హయాంలోనే కూలిపోయిందని ఆరోపించారు.

### కోర్టుకు వెళ్లింది ఎవరు?

కాళేశ్వరం కూలిన తర్వాత ధాన్యం ఉత్పత్తిలో నెంబర్‌వన్ అయ్యామని, వరిసాగులో దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రం తెలంగాణ అని కేంద్రమే చెప్పందని, నిర్మాణ సంస్థకు ఉన్న అనుభవం కూడా పట్టించుకోలేదని, రూ.21 వేల కోట్లు పూర్తిగా నష్టం జరిగిందని ఆరోపించారు. కాళేశ్వరంపై పారదర్శకంగా దర్యాప్తు చేయాలని జస్టిస్ పీసీ ఘోష్‌ను కోరామని అన్నారు. తాము ఎక్కడా కక్ష సాధింపు ధోరణితో వెళ్లలేదని, పారదర్శకంగా విచారణ చేయించామని స్పష్టం చేశారు. సభలో కమిషన్ నివేదిక పెట్టి, చర్చించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని, సుప్రీంకోర్టు మాజీ జడ్జి ఇచ్చిన నివేదికను కాంగ్రెస్ కమిషన్ అని ఎలా అంటారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ చేసిన


మిగతా 3లో...

# దయనీయంగా మారిన వరద బాధిత గ్రామాలు

- గోదావరి పరివాహకల్లో స్తంభించిన జనజీవనం
- చీకట్లో మగ్గుతున్న బాధితులు

**టి మీడియా, ఆగస్టు 31,నిజామాబాద్ :**
ఏకధాటిగా కురిసిన వర్షాలతో నిజామాబాద్ జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాల్లో జన జీవనం స్తంభించింది. వరదలో మునిగిన గ్రామాల పరిస్థితి దయనీయంగా మారింది. ఎటు చూసినా బురద, తడిచిన నిత్యావసరాలతో అవస్థలు పడుతున్నారు. రహదారులు కోతకు గురై రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్తు స్తంభాలు, నియంత్రికలు కొట్టుకు పోవడంతో కరెంట్ సరఫరా లేక చీకట్లో మగ్గుతున్నారు. వరద ధాటికి మిషన్ భగీరథ పైపులు విరిగిపోవడంతో తాగునీటి సరఫరా ఆగిపోయి ప్రజలు అల్లాడుతున్నారు. పరిహారం అందించడంతో పాటు ప్రభుత్వం వేగంగా మౌలిక సౌకర్యాలు కల్పించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

**అతలాకుతలం చేసిన వరద**
నిజామాబాద్ జిల్లాలో ముంపు బాధితులు అవస్థలు పడుతున్నారు. ఇందల్వాయి, ధర్పల్లి, సిరికొండ మండలాల్లో వరద బీభత్సం సృష్టించింది. ధర్పల్లి మండలంలోని కప్పలవాగు ఎన్నడూ లేనంతగా ఉగ్రరూపం దాల్చడంతో ముత్యాలమ్మ చెరువుకట్ట తెగి పలు గ్రామాలను వరద అతలాకుతలం చేసింది.



**సర్వం కోల్పోయామంటూ ఆవేదన**
వాడి, బీరప్పతండా, నడిమి తండా, లక్ష్మీతండాలను క్షణాల్లోనే వరద చుట్టుముట్టడంతో కట్టుబట్టలతో బయటకు వెళ్లారు. వరద తగ్గాక తమ ఊరిని, ఇంటిని చూస్తూ గుండెలు బాదుకుంటున్నారు. ఎటు చూసినా బురద నిత్యావసరాలు తడిసి దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. సిరికొండ మండలం కొండూరులో వరద తగ్గిన అనంతరం ఇళ్లలోని బురదను శుభ్రం చేసుకునేందుకు గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సర్వం కోల్పోయామంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రహదారులు కోతకు గురై ...**
ధర్పల్లి, సిరికొండ మండలాల్లో ముత్యాలవాగు తెగిపోవడంతో రహదారులు కోతకు గురై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పొట్ట దశలో ఉన్న పొలాల్లో ఇసుక మేటలు వేయడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడి పూర్తిగా పెట్టి నిండా నీట మునిగామని రోదిస్తున్నారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి ఎకరాకు రూ.25 వేల చొప్పున పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.
వరద గుప్పిట్లోనే పలు గ్రామాలు : రెంజల్, బోధన్, నవీపేట మండలాల్లో పలు గ్రామాలు ఇంకా వరద గుప్పిట చిక్కుకుని ఉన్నాయి. జలదిగ్బంధంలో చిక్కుకున్న మిట్టపూర్ వాసులు తమ ఆవేదన వ్యక్తం చేస్తూ వీడియో పంపారు. గర్భిణీలు, చిన్నారులు అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నా బోటు ఏర్పాటు చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బోటు ఏర్పాటు చేసి తమను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ప్రాధేయపడుతున్నారు.

**తినడానికి తిండి కూడా లేని స్థితిలో**
వరదల కారణంగా ఇంట్లో మొత్తం నీరు నిండిపోయింది. దీంతో తమ ఇళ్లలోని వస్తువులు, బట్టలు, నిత్యావసర సరుకులు అన్నీ బురదమయం అయ్యాయని బాధితులు అంటున్నారు. వరద వచ్చే సమయంలో ఏంచెయ్యాలో తెలియక ఇంటి మేడపై ఎక్కి సాయం కోసం ఎదురుచూశామని చెబుతున్నారు. వేసుకోడానికి బట్టలు కూడా లేని పరిస్థితి తలెత్తిందని పేర్కొన్నారు. తినడానికి తిండి, తాగడానికి నీరు కూడా లేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## గణేష్ ఉత్సవాలలో పాల్గొన్నా కొలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, ఆగస్టు 31,మేడ్చల్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ గ్రామంలో, నారాయణరెడ్డి కాలనీ, రీసినా స్కై బాచుపల్లి, మారుతి ఎలైట్ లో ఏర్పాటు చేసిన పలు వినాయకుని పూజ కార్యక్రమంలో కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి " స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని ఆకాక్షించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ నరసింహారెడ్డి, ఏ శ్రీనివాస్ రెడ్డి, ఏ మధు రెడ్డి, సత్తిరెడ్డి, జైపాల్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, వర్మ రాజు, రమణారెడ్డి, విజయ్, వరుణ్ శర్మ, కృష్ణారెడ్డి, రమేష్ గౌడ్, శ్రీనివాస్ రావు, మాలాద్రి, ప్రవీణ్, అప్పి రెడ్డి, ఫంగ శ్రీనివాస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చేతులమీదిగా ఆర్థిక సహాయం,రక్తదాన శిబిరం

**టీ మీడియా, ఆగస్టు31,మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 129 సూరారం డివిజన్, సంజయ్ గాంధీనగర్ లో ఆధ్వర్యంలో 50 మందితో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు, 10 మంది నిరుపేద విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ చేతుల మీదిగా 50 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.అనంతరం రక్తదానం చేసి యువకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ వినాయకుడి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నియోజకవర్గం ప్రజలు,యువకులు గణపతి మండపం చుట్టుపక్కల జాగ్రత్త ఉంటూ ఆ విగ్నేశ్వరుడికి పూజలు అందించాలన్నారు. విగ్నేశ్వరుడి ఆశీస్సులతో నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాములు,కూన రాఘవేందర్ గౌడ్, పెద్ద అరుణ్ కుమార్, అనిల్



కుమార్, హనుమంతరావు,సింగారయ్య, గోపాల్ రెడ్డి , పున్నారెడ్డి , రాములు కుమార, జైపాల్ రెడ్డి,రాజ కుమార్ , అనిల్ కుమార్,రాజశేఖర్ , అనిల్, హరి, సత్యనారాయణ, గిరి, డాక్టర్ అజయ్, వీర మణికంత, సాయి, వినోద్ , సతీష్ రెడ్డి , ప్రకాశ్ రెడ్డి , వివేక్ , కార్తీక్, లక్ష్మి నర్సింహా రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

- ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్

**టీ మీడియా, ఆగస్టు31,మేడ్చల్:**
రెండు నెలల క్రితం 28-6-2025 రోజున జీడిమెట్ల పోలీస్ స్టేషన్ దగ్గర్లో ఒక ఆర్టీసీ బస్సుకి బైక్ పైన వస్తున్న కిరణ్, శివ ఇద్దరు యువకులుకి యాక్సిడెంట్ కావడంతో ఆ సంఘటనలో అక్కడే ఉన్నటువంటి జీడిమెట్ల పోలీస్ సిబ్బంది అందరూ హఠాత్తుగా పరిగెత్తి వారిని దగ్గరలోని ఓ ప్రవేట్ హాస్పిటల్ కు పంపించి చేర్చడం వల్ల అక్కడ ఇమిడియెట్లీ ట్రీట్మెంట్ స్టార్ట్ అయ్యే లా చూడడం ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం వేరే హాస్పిటల్ కి వెళ్లి ట్రీట్మెంట్ చేసుకొని అసలు బ్రతుకుతరమే కష్టం అనుకున్న వ్యక్తులు రెండు నెలల తర్వాత శనివారం డిశ్చార్జ్ అయి ఆదివారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్కు వచ్చి వారు ధన్యవాదములు తెలియ చేశారని అదేవిధంగా ఒక పోలీస్ అధికారిగా చాలా హ్యాపీగా ఫీల్ అవుతున్నాను. ఇద్దరు వ్యక్తుల ప్రాణాలు కాపాడంటే మనము ఉద్యోగం చేస్తున్న దానికి సరదాగా లభించింది అనిపించింది వారు కూడా కృతజ్ఞతా భావంతో వచ్చి కలవడం చాలా సంతోషంగా వారి నాన్న మాట్లాడుతుంటే సార్ ఒక మూడు నిమిషాలు లేట్ అయితే మా అబ్బాయి చనిపోయేవాడు సార్. మీ వల్ల ఈరోజు మా



అబ్బాయి బతికిం అని చెప్తున్నప్పుడు మాకు కూడా పోలీస్ సిబ్బంది కూడా కళ్ళలో నీళు తిరిగాయి జాబ్ సాటిస్ఫాక్షన్ అనేది ఏ సందర్భంలో ఎలా వస్తుందో తెలియదు ఇద్దరు వ్యక్తులను కాపాడడం చాలా ఆనందంగా ఉంది ఈ సందర్భంగా యువతకు తెలియజేసిదంటే ఒకసారి ఆలోచించండి మీ తల్లిదండ్రులు ఈ పరిస్థితిలో ఉంటే ఎలా ఉంటది హాస్పిటల్ చార్జెస్ కట్టుకోలేక ఇవన్నీ సమస్యలు ఎదురైతే కాబట్టి దయచేసి యువకులు అత్యంత వేగంగా హెల్మెట్ లేకుండా వెళ్లద్దని ట్రాఫిక్ రూల్స్ అన్నీ ఫాలో అయితే ముందుకు వెళ్లాలని జీడిమెట్ల ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ సందర్భంగా తెలియజేశారు.



## స్థానిక ఎలక్షన్లో బిజెపి దే విజయం

**టీ మీడియా ,ఆగస్టు 31 ,ఆత్మకూర్:**
తెలంగాణ స్థానిక ఎంపీటీసీ మరియు జడ్పిటిసి ఎలక్షన్ల లో బిజెపి అత్యధిక స్థానాలు గెలుచుకొని సత్తా చాటుతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి అమరచింత మండలం పరిధిలోని రూరల్ ప్రాంతమైన కృష్ణంపల్లిలో మండల పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి మంగళ లావణ్య అధ్యక్షతన బిజెపి కార్యకర్తలతో కలిసి నిర్వహించిన విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా అమరచింత మండలంలో ఉన్న ఐదు ఎంపిటిసి సెగ్మెంట్లలో అత్యధిక స్థానాలు బిజెపి గెలిచి ఎంపీపి స్థానాన్ని కైవసం చేసుకుంటుందని తెలిపారు. అదేవిధంగా జెడ్పిటిసి స్థానాన్ని కూడా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు మల్లారెడ్డి, వినోద్ కుమార్, ఉపాధ్యక్షులు భరత సింహారెడ్డి , ధర్మాపురం శ్రీను, భీమ్సేన్, జిల్లా కౌన్సిల్ మెంబర్ హరీష్ ,పార్లమెంట్ కో కన్వీనర్ భీమిరెడ్డి మండల రూరల్ బూత్ అధ్యక్షులు శ్రీకాంత్, చుక్క నరేష్, రంగారెడ్డి కుమ్మరి రాజు, దేవర్ల మహేందర్, అంకె శ్రీను, మన్నెప్ రెడ్డి, పార్టీ నాయకులు క్యామ భరత్ ,ఒత్తి గడ్డ ఆంజనేయులు,రాజేందర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద అన్నదానం

**టి మీడియా, ఆగస్టు 31, పినపాక ప్రతినిధి:**
అశ్వాపురం మండలంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాల వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలో వర్తక సంఘం ఆధ్వర్యంలో, చవిటి గూడెం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో, మొండికుంటలోని తుమ్మల చెరువురోడ్డులో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వలబోజు మురళీకృష్ణ,యువజన నాయకులు మల్లెం కరణ్ కుమార్, భూక్యా సాయికిరణ్,ఆలయకమిటి సభ్యులు ముత్తబోయిన చందర్ రావు, మల్లెం మురళి, ఇలాసాగరపు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బీరం జన్మదిన వేడుకలు



**ఈ మీడియా ,ఆగస్టు 31,చిన్నంబావి :**
మండల కేంద్రం తో పాటు బెక్కెం గ్రామం లో కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, జన్మ దిన వేడుకలను బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలం లోని అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి బీరం హర్షవర్ధన్ రెడ్డి, కి పుట్టిన రోజు కానుకగా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, ఈదన్న యాదవ్, జయ గౌడ్, రాజు రెడ్డి, మధు నాయుడు, ఆనంద్ యాదవ్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## వందే భారత్ హాల్టింగ్తో పాలాభిషేకం

**టీ మీడియా, ఆగస్టు 31, రామకృష్ణాపూర్ :**
వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలు మంచిర్యాల రైల్వే స్టేషన్లో హాల్టింగ్ కోసం పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ పార్లమెంటులో పలుమార్లు చర్చించి మంచిర్యాలలోహాల్టింగ్ఇప్పించినందుకు రామకృష్ణాపూర్ లోని కాంగ్రెస్ ఆఫీసులో ఆదివారం కాంగ్రెస్ నాయకులు ఎంపీ వంశీకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, గోపు రాజం,పుల్లూరికళ్యాణ్,



పలిగిరికనకరాజు, కట్లారమేష్, కాంగ్రెస్నాయకులు, మహిళా నాయకురాలు పుష్ప,సునీత, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 31, మేడ్చల్ :**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీలోని 28వ వార్డు చర్చి గాగిల్లా పూర్ శివాజీ సేన యూత్ ఆధ్వర్యంలో వినాయకుని విగ్రహం ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిపారు అందులో భాగంగా ఆదివారం సాయంత్రం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా 28వ వార్డ్ మాజీ కౌన్సిలర్ జోస్పిన్ సుధాకర్ రెడ్డి పాల్గొని ఈ



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో రాజారెడ్డి, మురళి, ప్రశాంత్ రెడ్డి, రాజారెడ్డి, వేణు, రఫీ తో శివాజీ సేన యూత్ సభ్యులు సందీప్, నరేందర్, సాయి, ప్రశాంత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనం, ఉద్యోగ భద్రత కోసం పోరాడుదాం

- సీఐటీయు మండల నూతన కమిటీ ఎన్నిక

**టీ మీడియా,ఆగస్టు31,సింగరేణి(కారేపల్లి):**
పల్లెలో పారిశుధ్యం పనులతో ప్రజలను రోగాల బారి నుండి కాపాడుతున్న పంచాయతీ కార్మికులతో ప్రభుత్వాలు వెట్టిచారికి చేయించుకుంటున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. ఆదివారం కారేపల్లిలోని భాగం రామనర్సయ్య భవన్లో




గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్(సీఐటీయు) కారేపల్లి మండల మహాసభ జరిగింది. ఈసభలో కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకవచ్చి మల్టీపర్పస్ విధానం కార్మికులను కాలరాసేదిగా ఉందన్నారు. నెలవారి వేతనాలు లేక కార్మికుల కుటుంబాలు అవస్థల పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలకు నిధులు లేక పారిశుధ్య పనులు, మరమ్మత్తులు చేయలేక పంచాయతీ ప్రజల ఈసడిరపులకు గురవుతున్నారన్నారు. పోరాటాలతోనే కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత సాధ్యమన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక**
గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) మండల నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షకార్యదర్శులు ఎస్కె.హుస్సెన్, శాతురాజుపల్లి నాగేశ్వరరావు తో పాటు మరో 19 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## పీడితుల పక్షాన నిలబడేది కమ్యూనిస్టులే

**సీపీఐ బలోపేతానికి పరితపించిన నేత మంగు**

**టీ మీడియా,ఆగస్టు31,సింగరేణి(కారేపల్లి):**
ప్రపంచ వ్యాప్తంగా పీడితుల పక్షం వహిస్తూ వారి పక్షాన నిఖార్సుగా నిలబడేది కమ్యూనిస్టులే అని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. కారేపల్లి మండలం భాగ్యనగర్తండాలో ఇటివల మృతి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు గుగులోత్ మంగు



సంస్మరణ సభ సీపీఐ మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో దండి రమేష్ మాట్లాడుతూ ప్రజాసమస్యలే ఏజెండాగా కమ్యూనిస్టులు నిరంతరం పోరాటాలు చేసిన ఫలితంగానే పాలకులు పేదలకు సంక్షేమ పధకాలు అమలు చేస్తున్నారన్నారు. పాలకులు ఇచ్చిన హామీలు అమలయ్యేంతవరకు ప్రభుత్వాలపై పోరాటాలతో ఒత్తిడి తెస్తామన్నారు. గుగులోత్ మంగు నిబద్ధత గల కార్యకర్త అని కొనియాడారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ లో కీలక భూమిక పోషించారన్నారు. మంగు లేని లోటు కుటుంబానికే కాక ఈప్రాంత పార్టీకి తీరని లోటన్నారు. ఈ సంస్కరణ సభలో సిపిఐ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి లతాదేవి, రావి శివరామ కృష్ణ, శంకర్, బంధం నాగయ్య, ఉంగరాల సుధాకర్, గుగులోతు రామ్ చందర్, బస శ్రీనివాసరావు, నాయకులు అనంతరాములు, రాయల రామారావు, పోతనబోయిన రవి, సహదేవ్, అమృ, బావుసింగ్, కౌలియా, మంగు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## గణేశునికి మహిళలు పూజలు

**టి మీడియా, సెప్టెంబర్ 01, ముదిగొండ**
మండలంలోని వెంకటాపురం ఎస్సీ కాలనీలో బాలగణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద మహిళలు గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని ఐదో రోజు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు. కాగా 5వ రోజు పలువురు గ్రామస్తులు కుటుంబ సభ్యులతో అధిక



సంఖ్యలో పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో ప్రత్యేకతను చాటుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, యూత్ సభ్యులు, చిన్నారులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనలను పరిశీలించిన కమిషనర్

**టీ మీడియా, ఆగస్టు31,మేడ్చల్:**
గణేష్ నిమజ్జనం లో భాగంగా, కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ మున్సిపల్ స్టాప్ అందరికీ సూచనలు ఇచ్చారు , దొమ్మర పోచంపల్లి లోని కుడికుంట చెరువును వద్ద ఏర్పాటుచేసిన భారీ కేట్లు క్రేన్లను పరిశీలించినారు అదేవిధంగా అందరికి సూచనలు ఇవ్వడం జరిగింది, బరంపేట లోని పెద్ద చెరువు వద్ద నిమజ్జన కార్యక్రమాలను పరిశీలించినారు, అదేవిధంగా మల్లంపేటలోని కత్వ చెరువు, దుండిగల్ లోని పెద్ద చెరువు, గాగిలాపూర్ లోని కోతినారు




చెరువు , శంభుపూర్ లోని సాకిన్ చెరువు ల వద్ద నిమజ్జనా కార్యక్రమాలను పర్యవేక్షించినారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ బి సురేందర్ నాయక్, వాట్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ను కలిసిన ఆరీఫ్

**టీ మీడియా, ఆగస్టు 31, పెబ్బేరు :**
మహబూబ్ నగర్ లో వారి నివాసంలో మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల కొత్వాల్ని పెబ్బేర్ మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఎండీ ఆరీఫ్ కలిసి మైనారిటీ కార్పొరేషన్ ద్వార వచ్చే నిధులను ఎక్కువ శాతం పెబ్బేర్ మండలానికి ఇవ్వాలని కోరడం జరిగింది వారు సానుకూలంగా స్పందించడం జరిగింది





## నవరాత్రి ఉత్సవాల్లో మహాఅన్నదానం

- ప్రారంభించినమల్లి బాబు యాదవ్

**టీ మీడియా, ఆగస్టు 31, కామేపల్లి:**
మహాగణపతి నవరాత్రుల ఉత్సవం సందర్భంగా కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలోని రామాలయంలో జరిగిన మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. వందలాది మంది పాల్గొన్న అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రారంభించారు. వినాయకుని మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి న తదనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దాదాపు 130 సంవత్సరముల క్రితం ప్రారంభించిన గణపతి నవరాత్రి ఉత్సవాలు దేశ ప్రజల సమైక్యతకు స్వాతంత్ర ఉద్యమకాంక్షకు ప్రతీకగా నిలిచిపోయాయని, నాటినుండి నేటి వరకు ఏటేటా గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రతి పల్లెలో నగరాలలో భారీ మండపాలతో, భారీ విగ్రహాల సెట్టింగులతో యువకులు అత్యుత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపారు. గణపతి నవరాత్రుల కార్యక్రమాలను శాంతియుతంగా సుకృద్భావ వాతావరణంలో జరుపుకోవాలని, ప్రతి ఒక్కరికి ఆ గణనాథుని ఆశీర్వాదాలు కలిగాలని, గ్రామాలలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పంటలతో పచ్చని పైర్లతో కళకళలాడాలని, భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో గుంటుపల్లి వెంకట్రావు, దిండిగల శబరి నాథ్, భూక్య నాగేంద్రబాబు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, శీలం పుల్లయ్య, జన్నారపు లింగయ్య, తోటకూర నరసింహారావు, పగిడిపల్లి రాములు దొడ్డ శ్రీను ఎర్రగడ్డ చంద్రయ్య, కత్రోజ్ రామయ్య,దేరంగుల తిరపయ్య,నరసింహారావు, నాగండ్ల పిచ్చయ్య చింతల వెంకటేశ్వర్లు, దుద్దుకూరి ఉపేందర్, గంట శ్రీను పబ్బతి నరసింహారావు, మరియు భక్తులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## గణేష్ మండపంలో పూజలు నిర్వహించిన ఎస్ఐ

**టి మీడియా, ఆగస్టు 31, పినపాక ప్రతినిధి:**
గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బూర్గంపాడు మండలం సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన గణపతి మండపంలో ఆదివారం బూర్గంపాడు ఎస్ఐ మేడ ప్రసాద్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజల అనంతరం,



ఎస్ఐ మేడ ప్రసాద్ గణపతి మండపం వద్ద భక్తులకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాలనీ యువకులు స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. ప్రసాద్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతి భద్రతలను కాపాడడంలో అందరూ సహకరించాలని సూచించారు. యువకులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఆయన కొనియాడారు.

# మంచిర్యాల-సికింద్రాబాద్‌కు వందేభారత్ రైళ్లు

- 3 గంటల్లోనే చేరుకోవచ్చు



**టి మీడియా, ఆగస్టు 31, హైదరాబాద్ బ్యూరో :**
ఏ గ్రేడ్ రైల్వేస్టేషన్‌గా గుర్తింపు పొందిన మంచిర్యాలలో ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదలపై సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. గత సంవత్సరం సెప్టెంబరులో సికింద్రాబాద్ - నాగ్‌పూర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు మొదలైంది. ఈ రైలును మంచిర్యాలలో నిలుపుదల చేయాలని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాసంఘాలు పలుమార్లు రైల్వే ఉన్నత అధికారులతో పాటు ఎంపీ వంశీకృష్ణ లోక్‌సభలో ప్రస్తావించారు. ఈ విషయంపై స్పందించిన రైల్వే శాఖ ఎట్టకేలకు శనివారం కాగజ్‌నగర్, మంచిర్యాల రైల్వేస్టేషన్‌లో నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ ఉత్తర్వులతో జిల్లాతో పాటు, కుమురం భీం జిల్లా ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేశారు.

**ఆర్థికపరంగా డిమాండ్ ఉంటుంది**
వందేభారత్ రైలు మంచిర్యాల రైల్వేస్టేషన్‌లో నిలుపుదలకు అవకాశం కల్పించినప్పటికీ ప్రయాణికుల సంఖ్య, ఆదాయాన్ని పరిశీలిస్తామని అధికారులు తెలిపారు. ప్రస్తుతానికి మంచిర్యాల రైల్వేస్టేషన్ ఆదాయం రోజుకు రూ.4.5 లక్షలు, ప్రయాణికుల సంఖ్య 4,000. వీటిలో ముఖ్గా మంచిర్యాల నుంచి సికింద్రాబాద్‌కు రాకపోకలు సాగించేవారే ఎక్కువ. మంచిర్యాల జిల్లా కేంద్రంగా ఏర్పడినసనుంచి వ్యాపారపరంగా అభివృద్ధి చెందింది. ఆసుపత్రులు, విద్యాసంస్థలు, కార్పొరేట్ సంస్థలు, అధికారుల రాకపోకలు పెరిగాయి. రోజువారీ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఏసీ టికెట్లు దొరకని పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి పరిస్థితుల్లో వందేభారత్‌కు మంచిర్యాల రైల్వేస్టేషన్‌లో ఆర్థికపరంగా డిమాండ్ ఉంటుందని స్థానిక ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**కేవలం 3 గంటల్లోనే హైదరాబాద్‌కు**
మంచిర్యాల నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లేందుకు ప్రతి రోజు ఉదయం 5 గంటలకు భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఉంది. తరువాత మధ్యాహ్నం 1.30 గంటలకు ఇంటర్‌సిటీ, మధ్యాహ్నం 3.40 గంటలకు కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ అందుబాటులో ఉంటుంది. ఉదయం 5 గంటలకు తరువాత రాష్ట్ర రాజధానికి వెళ్లాలని అనుకుంటే రోడ్డు మార్గం ఒక్కటే దిక్కు. హైదరాబాద్?కు వెళ్లినా ఉదయం 11 గంటలకు చేరుకుంటాము. బస్సు మార్గంలో 5 గంటలకుపైగానే టైం పడుతోంది. ఫలితంగా ప్రయాణికులు ప్రైవేట్? సంస్థ వాహనాలతో పాటు ఆర్టీసీ వాహనాలైన లహరి, గరుడ, ఇంద్ర బస్సులను సంప్రదిస్తున్నారు. వీటికి టికెట్ ధర ఒక్కరికి రూ.600 నుంచి రూ.900 వరకు ఉంటుంది. వందేభారత్ రైలు అందుబాటులోకి రావడంతో మంచిర్యాల జిల్లావాసులకు హైదరాబాద్‌కు కేవలం 3 గంటల్లోనే చేరుకునే వెసులుబాటు ఉంటుంది.

**టికెట్ ధరలు ఎలాగుంటాయంటే**
ఈ వందేభారత్ రైలు వారంలో మంగళవారం మినహా అన్ని రోజుల్లో నడుస్తుంది. రోజూ నాగ్‌పూర్‌లో ఉదయం 5 గంటలకు ప్రారంభమయ్యే ఈ రైలు మంచిర్యాలకు ఉదయం 9 గంటలకు రానుంది. మధ్యాహ్నం 12.35 వరకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకుంటుంది. తిరిగి మధ్యాహ్నం ఒంటి గంటకు మొదలయ్యే ఈ రైలు మంచిర్యాల రైల్వేస్టేషన్‌కు మధ్యాహ్నం 03.30 గంటలకు చేరుకుంటోంది. ఇక టికెట్ ధరలు ఇప్పటికీ నిర్దేశించకపోయినా మంచిర్యాల నుంచి సికింద్రాబాద్‌కు రూ.850, మంచిర్యాల నుంచి నాగ్‌పూర్‌కు రూ.800 ఉంటుందని ఓ అంచనా.

**మరికొంత సమయం**
వందేభారత్ రైలు మంచిర్యాలలో నిలుపుదల కార్యరూపం దాల్చడానికి మరికొంత టైం పట్టనుంది. నాగ్‌పూర్ - సికింద్రాబాద్ మార్గంలో ప్రస్తుతానికి నాగ్‌పూర్, చంద్రపూర్, సేవాగ్రాం, కాజీపేట, బల్లార్షా, రామగుండం, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్లలో ఆగుతుంది. నూతనంగా మంచిర్యాలతో పాటు కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్‌లలో నిలవనుంది. రైలు టైం, టికెట్ ధరల కేటాయింపుల తరువాత ప్రారంభ తేదీని ఖారారు చేసేందుకు మరో ఇరవై రోజుల టైం పడుతుందని రైల్వే అధికారులు చెబుతున్నట్లు సమాచారం.

## బిజెపి గిరిజనా మోర్చ నాయకుల అరెస్టు

**టీ మీడియా ఆగస్టు 31 కామేపల్లి:**



బిహార్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ తలపెట్టిన 'ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ కార్యర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ గారు దేశ ప్రధాని శ్రీ ప్రధాని నరేంద్ర మోదీ ని, ఆయన తల్లిని దూషించడాని తీవ్రాంగా ఖండిస్తు తెలంగాణ రాష్ట్ర మోర్చ అధ్వర్యంలో హైదరాబాద్ లో తలపెట్టిన నిరసన కార్యక్రమానికి వెళ్ళుతున్న గిరి మోర్చా రాష్ట్ర అధికారి ప్రతినిధి భూక్యా శీను నాయక్ ని మరియు కామేపల్లి మండల బిజెపి బిజెపి నాయకులను ఆదివారం నాడు , తెల్లవారుజామున నాలుగు గంటలకే హౌజ్ అరెస్టు చేసి కామేపల్లి పోలీసు స్టేషన్ కు తరలించడం జరిగింది. ముందస్తు అరెస్టుపై గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్యా శ్రీను నాయక్ తీవ్రస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన మండిపడ్డారు. బిహార్‌లో.... రాహుల్ గాంధీ సభలో కాంగ్రెస్ కార్యకర్తలు అరుస్తూ మోదీని,ఆయన తల్లిని దూషించడం రాహుల్ గాంధీ రాజకీయాలు మరింత దిగజారిపోయాయని, బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరియు కాంగ్రెస్ నేతలు ఇలా మోడి తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ మరియు కాంగ్రెస్ పార్టీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బిహార్, పశ్చిమ బెంగాల్,అస్సాం రాష్ట్రాలలో అక్రమంగా చోరబడిన బంగ్లాదేశీయుల ఓట్లను తొలగిస్తే కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఇబ్బందో రాహుల్ గాంధీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టు మండల అధ్యక్షుడు రామారావు మండల నాయకులు రమణయ్య బాలకృష్ణ పోలూరు రామచంద్రయ్య భద్రయ్య బసవయ్య ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు.

# బ్యాంకు చోరీ లో నిందితులను అరెస్ట్

- మొత్తం 44 మంది, 15.237 కిలోల ఆభరణాలు రికవరీ

**టీ మీడియా,ఆగస్టు 31,రామగుండం ప్రతినిధి :**
మంచిర్యాల జిల్లా,చెన్నూర్ ఎస్బిఐ బ్యాంకు బంగారం చోరీ కేసులో ఆదివారం రామగుండం కమిషనర్ రేట్ పోలీస్ లు 44మందిని అరెస్ట్ చేసారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం లో అరెస్ట్ వివరాలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ వెల్లడించారు. 2025 ఆగస్టు 23వ తేదీ, సమయంలో,రితేష్ కుమార్ గుప్తా,రీజినల్ మేనేజర్, ఎస్బిఐ చెన్నూర్ పీఎస్ చెన్నూర్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు ప్రకారం బ్యాంకులో 402 గోల్డ్ లోన్ ఖాతాల ఆభరణాలు (25.17 కిలోల బంగారం) విలువ రూ.12.61 కోట్లు నగదు రూ.1.10 కోట్లు దుర్వినియోగం చేయబడి, దొంగిలించబడ్డాయి. ఈ ఫిర్యాదు అందుకున్న వెంటనే రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్,ఏ. భాస్కర్,ఐపీఎస్,డీసీపీ మంచిర్యాల్ పర్యవేక్షణలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు బాధ్యతను ఏ. వెంకటేశ్వర్,ఏసీపీ జైపూర్‌కు అప్పగించారు. దర్యాప్తు అధికారి,ప్రత్యేక బృందాలు బ్యాంకును తనిఖీ చేసి, సాంకేతిక ఆధారాలను సేకరించి,క్యాషియర్ నరిగె రవీందర్ ఖాతాలో ఆడిట్ నిర్వహించగా భారీగా అనుమానాస్పద డిపాజిట్లు ఉన్నట్లు తేలింది. ప్రధాన నిందితుడు నరిగె రవీందర్ (క్యాషియర్)ను



అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా,ఆయన చెప్పిన ప్రకారం అక్టోబర్ 2024కు ముందే ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లో రూ.40 లక్షలు పోగొట్టుకున్నాడు. తన నష్టాన్ని పూడ్చుకోవడం కోసం మరింత బెట్టింగ్ కొనసాగించడానికి బ్రాంచ్ మేనేజర్ వెన్నపురెడ్డి మనోహర్,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి లక్కాకుల సందీప్‌తో కలిసి మోసానికి పాల్పడ్డాడు. బ్యాంక్ కరెన్సీ ఛెస్ట్ యొక్క తాళం మేనేజర్,క్యాషియర్ సంయుక్త ఆధీనంలో ఉండేది. మేనేజర్ వెన్నపురెడ్డి మనోహర్తన తాళాన్ని క్యాషియర్‌కు ఇచ్చినాడు. దాన్ని ఉపయోగించుకుని, నరిగె రవీందర్, క్యాషియర్, మేనేజర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి సహకారంతో బంగారం,నగదు దొంగిలించేందుకు పథకం రచించాడు. అక్టోబర్ 2024 నుండి తరచూ గోల్డ్ లోన్ చెస్ట్ నుండి బంగారం తీసి, తన స్నేహితులు %-% కొంగోండి బీరష్ (సేల్స్ మేనేజర్,మంచిర్యాల), కొడాటి రాజశేఖర్ (కస్టమర్ రిలేషన్ మేనేజర్, మంచిర్యాల), బొల్లి కిషన్ (సేల్స్ ఆఫీసర్, మంచిర్యాల్)కు అప్పగించేవాడు. వీరు ఆ బంగారాన్ని ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలలో తాకట్టు పెట్టి, డబ్బును తమ ఖాతాల్లో జమ చేసి,కొంత కమిషన్ తీసుకుని మిగతా మొత్తాన్ని క్యాషియర్ రవీందర్‌కి బదిలీ చేసేవారు. ఇప్పటివరకు నిందితులు 10 ప్రైవేట్ గోల్డ్ లెండింగ్ కంపెనీలలో 44 మంది పేర్లపై 142 గోల్డ్ లోన్లు తీసుకున్నారు. అలాగే,క్యాషియర్ నరిగె రవీందర్ బ్రాంచ్ మేనేజర్‌తో కుమ్మక్కై తన భార్య, మరిది,స్నేహితుల పేర్లతో తప్పుడు గోల్డ్ లోన్లు 42 మంజూరు చేసి,బంగారం లేకుండానే రూ.1.58 కోట్లు,4.14 కిలోల బంగారం తాకట్టు పెట్టినట్లు చూపించారు విత్‌డ్రా చేసుకున్నాడు. అంటే వాస్తవ నష్టం 21 కిలోల బంగారం విలువ. అలాగే క్యాషియర్ రవీందర్,ఏటీఎంలలో నగదు రీఫిల్ చేసే సమయంలో కూడా డబ్బు అపహరించేవాడు. దర్యాప్తు అధికారి ఇప్పటివరకు 3 బ్యాంకు అధికారులు,వారికి తోడ్పడిన 41 మందితో కలిపి మొత్తం 44 నిందితులను అరెస్టు చేశారు. గోల్డ్ లోన్ కంపెనీ మేనేజర్ ల పాత్ర పై విచారణ జరుగుతుంది. ఈ కేసును తక్కువ కాలంలోనే చాకచక్యంగా ఛేదించినందుకు ఏ.భాస్కర్,ఐపీఎస్ డీసీపీ మంచిర్యాల్,ఏ.వెంకటేశ్వర్ ఏసీపీ జైపూర్,దేవేందర్ రావు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చెన్నూర్,ఆర్.బన్సీలాల్ సీఐ చెన్నూర్ రూరల్,డి.వేను చందర్ సీఐ శ్రీరాంపూర్,ఏ.అశోక్ సీఐ మంచిర్యాల్ రూరల్, కె.నరేష్ కుమార్ ఇన్స్పెక్టర్,బాబురావు ఇన్స్పెక్టర్ సీసీఎస్,ఎస్ఐ లైన పి.సుబ్బారావు,శ్రీధర్, రాజేందర్,శ్వేత,సంతోష్, లక్ష్మీ ప్రసన్న,కోటేశ్వర్, ఉపేందర్ రావు, చంద్రశేఖర్,రవి,హెడ్ కానిస్టేబుళ్లైన శంకర్,రవి, పీసీలైన రమేష్,ప్రతాప్, తిరుపతి,లింగమూర్తి తదితరులను రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అభినందించారు.

## డీడీ సత్యనారాయణ పదవీ విరమణ

- మహానాడు జిల్లా నాయకులుశుభాకాంక్షలు

**టి మీడియా, ఆగస్టు 31,ఖమ్మం:**



జిల్లా కలెక్టరేట్ ఐడిఓసి మీటింగ్ హాల్‌లో సామాజిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ ఉద్యోగ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్మిత్ర బృందం గుడిపూడి కృష్ణయ్య డి.వెంకటేశ్వర్లు, జమ్మివీరబాబు కృష్ణ మల్లేష్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు నాయకులు మాట్లాడుతూ, సత్యనారాయణ తన పదవీకాలమంతా సామాజిక సంక్షేమ రంగంలో విశిష్టమైన సేవలందించారని కొనియాడారు భవిష్యత్తులో ఆయను ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని



ఆకాంక్షించారు.

## 40 బీఆర్ఎస్ కుటుంబాలు కాంగ్రెస్‌లోకి చేరిక

**టీ మీడియా, ఆగస్టు 31,నేలకొండపల్లి :**
మండలంలోని రాజేశ్వరపురం గ్రామంలో ఆదివారం రాజకీయ వాతావరణం మారింది. గ్రామానికి చెందిన 40 బీఆర్ఎస్ కుటుంబాలు ఆ పార్టీకి వీడ్కోలు పలికి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ చేరికలు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో, గ్రామ కాంగ్రెస్ నాయకుడు ఎర్రబోయిన నర్సయ్య ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.... మంత్రి పొంగులేటి ప్రజల కోసం రాత్రింబగళ్లు కష్టపడుతున్నారని తెలిపారు. పేదల కష్టాలు తీర్చడంలో, రైతుల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గానికి ఆయన చేస్తున్న అభివృద్ధి, సేవలే ఈ రోజు గ్రామ ప్రజలను కాంగ్రెస్ వైపు నడిపించాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌లో చేరిన ప్రతి కుటుంబానికి పూర్తి గౌరవం, తగిన ప్రాధాన్యం లభిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, నంబూరి రామారావు, పూర్ణ, వజ్జా శ్రీను, రమేష్, వీరయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో చెస్ పోటీలు

**టీ మీడియా, ఆగస్టు 31, రామకృష్ణాపూర్:**



క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో గణపతి నవరాత్రులను పురస్కరించుకొని అల్లూరి సీతారామరాజు నగర్ లోని ఫ్రెండ్స్ యూత్ గణేష్ మండలి కమిటీ సభ్యులు ఆదివారం చెస్ పోటీలు వైభవంగా నిర్వహించారు. ఈ చెస్ పోటీలు పెద్దలకు,పిల్లలకు వేరువేరుగా ఆడించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు చెస్ పోటీలోని విజేతలకు మెడల్స్ తో పాటు షీల్డ్ లు బహుకరణ చేయడం జరిగినది. చెస్ పోటీలోని విజేతలు పిట్టల శివకృష్ణ, గడ్డం సాయి ప్రణయ్,ఎండి మెహమీన్,లక్ష్మీ ప్రసన్న,తాండ్ర సాయి కీర్తన.

## ఓపెన్ డిగ్రీకి దరఖాస్తు చేసుకోండి

**టీ మీడియా, ఆగస్టు 31,మధిర:**



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ప్రవేశానికి సెప్టెంబర్ 12 వరకు గడువు ఉందని మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల అంబేడ్కర్ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ శీలం.ఇందిర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, పాలిటెక్నిక్, డిప్లమా, ఐటీఐ పాస్ అయిన వారు సంబంధిత సర్టిఫికెట్లతో మీసేవలో లేదా టీఎస్ ఆన్లైన్లో దర ఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అదనపు సమాచారం కోసం 9553359879, 9666366833 నంబర్లను సంప్రదించాలని కోరారు.



## వినాయక చవితి ఉత్సవాల్లో అన్న ప్రసాద వితరణ

**టీ మీడియా ,ఆగస్టు 31 ,పెబ్బేరు:**
ఆదివారంపెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో ని 8వ వార్డులో వినాయక చవితి ఉత్సవాలలో భాగంవీరంపేటఆంజనేయస్వామి గుడి పూజారి ఆంజనేయులు తండ్రి పూజారి కీశే బుచ్చన్న జ్ఞాపకార్థం ఆదివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజి కౌన్సిలర్ ఎల్లారెడ్డి మాజీ కో అప్షన్ ఎండి ముస్తాక్ ఎండి ఖాజా పూజారి వెంకటేష్ రంగస్వామి గౌడ్ ఎం లక్ష్మీకాంత్ ఎన్ రాజగౌడ్ రంగం నరసింహ గోపాల్ శ్రీను పూజారి హనుమాన్ వై చింతలయ్య యం రాఘవేంద్ర వై బ్రహ్మీ వై దేవేందర్ వెంకటేష్ ఓంకార్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సహా వారందరిపై చర్యలు తీసుకోండి

అంచనాల సవరణలో ఎలాంటి మంచి ఉద్దేశం, నిజాయతీ లేకుండా జరిగిందని అందుకు బాధ్యులైన ఇంజినీర్లపై చర్యలు తీసుకోవాలని కమిషన్ స్పష్టం చేసింది. సవరించిన అంచనాల ఉత్తర్వులను, ఆ తర్వాత కేబినెట్ ఆమోదం కోసం పెట్టిన నాటి నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి, ఈఎన్?సీ, రాష్ట్రస్థాయి స్టాండింగ్ కమిటీ సభ్యులపై చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది. వ్యాప్కోస్ నివేదికలో ఫ్లడ్ బ్యాంక్స్, డ్రైనేజీ కాల్వల ప్రస్తావన లేనప్పటికీ అందుకోసం అంచనాల సవరణకు సిఫార్సు చేసిన నాటి ఈఎన్?సీ మురళీధర్?పై చర్యలు తీసుకోవాలని సూచించింది. మూడు బ్యారేజీల డిజైన్లు, డ్రాయింగ్?లు తగిన వివరాలు లేకుండానే తప్పుగా సిద్ధం చేశారని, నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యానికి వారిపై చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది. రూ.వేల కోట్లతో నిర్మించే నిర్మాణాలపై అలసత్వం : రూ.వేల కోట్లతో నిర్మించే దశాబ్దాల పాటు ఉండాల్సిన నిర్మాణాలకు అలసత్వంతో, బాధ్యతా రాహిత్యంతో డిజైన్లు అందించినందుకు తగు చర్యలు తీసుకోవాలని కమిషన్ పేర్కొంది. బ్యారేజీల నిర్మాణం కోసం స్థలాన్ని సకాలంలో అప్పగించని ఇంజినీర్లపై చర్యలకు సిఫార్సు చేసింది. ఏజెన్సీలకు అనుచిత లబ్ధి చేకూర్చేందుకు ఒప్పంద గడువు పొడిగించిన ఇంజినీర్లపై చర్యలకు సిఫార్సు చేసింది. రూ.6.77 కోట్ల వ్యయంతో వ్యాప్కోస్ ఇచ్చిన డీపీఆర్?ను పూర్తిగా పక్కన పెట్టినందుకు బాధ్యులైన ఇంజినీర్లు, హైపవర్ కమిటీ సభ్యుల నుంచి రికవరీ చేయాలని సిఫార్సు చేసింది. మోడల్ స్టడీస్ సరిగా చేయనందుకు టీఎస్ఈఆర్ఎల్ ఇంజినీర్లపై తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఆనకట్టల నిర్మాణ రికార్డులు సరిగా నిర్వహించని, తగిన క్వాలిటీ కంట్రోల్ చేయని, దురుద్దేశంతో కంప్లీట్ సర్టిఫికెట్ ఇచ్చిన ఇంజినీర్లపై చర్యలకు సిఫార్సు చేసింది. మేడిగడ్డ ఆనకట్టలో ఏడో బ్లాక్?ను ఆ సంస్థే నిర్వహించాలి : మేడిగడ్డ ఆనకట్టలో ఏడో బ్లాక్?ను ఎల్ అండ్ టీ సంస్థే పునరుద్ధరించాలని, లేదంటే చట్టప్రకారం ఆ మొత్తాన్ని సదరు సంస్థ నుంచి రాబట్టాలని సిఫార్సు చేసింది. అన్నారం, సుందిళ్ల ఆనకట్టల లోపాలను కూడా ఆయా ఏజెన్సీలు వారి వ్యయంతోనే సరిదిద్దాలని పేర్కొంది. మూడు ఆనకట్టల్లో నీటిని నిల్వ చేసి దెబ్బ తినేందుకు కారణం అయిన కాళేశ్వరం ఈఎన్?సీ, సీఈ, ఇంజినీర్లపై చర్యలకు సిఫార్సు చేసింది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ యాక్ట్ ప్రకారం ఆనకట్టల నిర్వహణలో విఫలమైనందుకు బాధ్యులైన ఇంజినీర్లపై చర్యలకు సిఫార్సు చేసింది. ఆనకట్టల నిర్వహణ, తగిన విధంగా చేయటంలో విఫలమైన ఓ అండ్ ఎం ఈఎన్?సీ పైన కూడా చర్యలకు సిఫార్సు చేసింది. కాళేశ్వరం కార్పొరేషన్ తీసుకున్న రుణాలకు సంబంధించి ప్రభుత్వం చేసిన చెల్లింపులను బోర్డు సభ్యుల నుంచి రికవరీ చేసే అంశాలన్నీ పరిశీలించాలని కమిషన్ సూచించింది. కాళేశ్వరం కార్పొరేషన్?కు ఎలాంటి ఆదాయం లేనప్పటికీ, బోర్డు ద్వారా ఏజెన్సీలకు డబ్బులు చెల్లించినందుకు సభ్యులపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపింది. కమిషన్ ముందు తప్పుడు సమాచారం ఇచ్చిన ఈఎన్?సీ హరిరామ్, చీఫ్ ఇంజినీర్లు నరేందర్ రెడ్డి, టి.శ్రీనివాస్, ఈఈ ఓంకార్ సింగ్?పై తగు చర్యలు తీసుకోవాలంది.

# డ్యామ్‌కు, బ్యారేజీకి తేడా లేకుండా కాళేశ్వరం

పనుల వల్ల రాష్ట్రానికి శాశ్వత నష్టం జరిగిందని విమర్శించారు. అసెంబ్లీలో నివేదిక ప్రవేశపెట్టకుండా చూడాలని కోర్టుకు వెళ్లింది ఎవరని ప్రశ్నించారు.

**తప్పుడు విధానాల వల్లే కుప్పకూలింది**
అప్పటి సీఎం కేసీఆర్? తప్పిదాలు ఉన్నాయని జ్యుడీషియల్ కమిషన్ నివేదిక ఇచ్చిందని, ప్లానింగ్, నిర్మాణం, పూర్తి, నిర్వహణలో లోపాలు ఉన్నాయని స్పష్టం చేసిందని తెలిపారు. తమ ప్రభుత్వం పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగానే వెళ్తోందని, శాసనసభలో చర్చించాకే చర్యలు ఉంటాయని చెప్పామని, బ్యారేజ్‌ల డిజైన్లలో రాంగ్ ప్లానింగ్ ఉందని కమిషన్ చెప్పిందని గుర్తు చేశారు. నిపుణుల కమిటీ చెప్పిన దాన్ని కూడా వారు వినలేదని ఆరోపించారు. తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవని చెప్పడం అబద్ధమని కమిషన్ చెప్పిందని, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల టెండర్ల విధానంలో నిబంధనలు ఉల్లంఘించారని చెప్పిందని అన్నారు. మీరు అనుసరించిన విధానం చట్టవిరుద్ధమని కమిషన్ చెప్పిందని, ప్రాణహిత-చేవెళ్ల వద్ద ప్రాజెక్టు కడితే రూ.60 వేల కోట్లు ఆదా అయ్యేవని, ఆ రూ.60 వేల కోట్లతో అనేక ప్రాజెక్టులు పూర్తయ్యేవని, అప్పటి ప్రభుత్వ తప్పుడు విధానాల వల్లే బ్యారేజ్ కుప్పకూలిందని విమర్శించారు.

**భవిష్యత్ కార్యాచరణ సీఎం ప్రకటిస్తారు :**
కాంట్రాక్టర్లకు మేలు చేసేలా అప్పటి ప్రభుత్వ పెద్దలు వ్యవహరించారని కమిషన్ చెప్పిందని, ఏయే నేతలు, అధికారులు బాధ్యులో కూడా కమిషన్ స్పష్టం చేసిందని మంత్రి తెలిపారు. 660 పేజీల పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సభ ముందుంచామని, ఇంజినీర్లు, ఐఏఎస్‌లు కూడా బాధ్యులని స్పష్టంగా చెప్పిందని, నాటి సీఎం నేరుగా బాధ్యులని కమిషన్ నివేదిక ఇచ్చిందని, నీటిపారుదల, ఆర్థికశాఖ మంత్రులు కూడా బాధ్యులను కమిషన్ చెప్పిందని అన్నారు. నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని తెలిపారు. సాధారణంగా తప్పు చేసినవారు ఎవరైనా సిగ్గుపడతారని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వహణను ప్రభుత్వానికి పెనుభారంగా మార్చారని, విద్యుత్‌శాఖకు ఇప్పుడు రూ.9,735 కోట్ల కరెంట్ బిల్లులు కట్టాలని, సభ్యుల అభిప్రాయాలు తీసుకున్నాక సీఎం భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తారని వివరించారు.

## యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

**టీ మీడియా, ఆగస్టు 31, ఆత్మకూర్ :**



వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీలోని రామకృష్ణ కాలనీ యూత్ యూత్ ఆధ్వర్యంలో వినాయకుని విగ్రహం ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిపారు. అందులో భాగంగా ఆదివారం మధ్యాహ్నం బసయ్య శెట్టి చే అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంల భక్తులు అధిక సంఖ్యలో హాజరై అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం నిమజ్జన కార్యక్రమంలో భాగంగా లక్కీ డిప్ లడ్డును డాక్టర్ సంతోష మురళి వారికి లక్కీ డిపో తగిలింది. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు శివానంద్ జగదీశ్వర్ గౌడ్ కొండాపురం రాము, బాలరాజు, సుమంత్, అక్షర దామోదర్, నరేందర్, కంప్యూటర్ మధు, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


**FORMAT FOR INFORMATION BY DIGITAL NEWS PAPER PUBLISHERS UNDER -RULE 18**

NAME TITLE : T-MEDIA
Language : TELUGU
WEBSITE URL : tmedia.net.in epaper
SOCIAL MEDIA ACCOUNTS : Youtube,FACEBOOK, INSTAGRAM, X
NAME ENTRY : 2016
ENTRY MONTH AND YEAR NEWS PAPER : 11/11/2016

**CONTACT INFORMATION (IN INDIA)**
A.CONTACT person(s) : **SANAGAPATI MURALI KRISHNA**
B.ADRESS : H.NO: 5-5-25, MUSTHAFA NAGAR, KHAMMAM, TELANGANA
PHONE:8919710365, 8500515365,7382990365
e-mail: official.infotmedia@gmail.com

**GRIEVANCE MECHANISM**
A) GRIEVANCE REDRESSAL OFFICER : S. MURALI KRISHNA
B) NAME OF THE SELF REGULATING BODY : T MEDIA
C). PARTICULARS OF NEWS EDITORS) : SANAGAPATI MURALIKRISHNA.

S.Murali Krishna hereby declare that the PARTICULARS given above are true to the best knowledge and belif.
DATE : 1/09/2025
PLACE : khammam
S/D-
**S.MURALI KRISHNA**
PUBLISHER